హైదరాబాద్ వార్త

లెక్కల్లో తొండి.. మార్కెట్ సెస్‌కు గండి

ఒక్కో వ్యాపారి ఏడాదికి దాదాపుగా కోటి రూపాయలకుపైగానే వ్యాపారం నిర్వహిస్తున్నా రికార్డల్లో స్వల్పంగా చూపిస్తున్నారు. ఈఅక్రమ వ్యవహారం వల్ల మార్కెటింగ్ శాఖకు కోట్లలో నష్టం వస్తుంది. సెస్ ద్వారా వచ్చే ఆదాయం కంటే దాదాపు నాలుగింతలు కమీషన్ ఏజెంట్ల జేబుల్లోకి వెళ్తున్నట్లు సమాచారం. ప్రతి మార్కెట్‌లో కమీషన్ ఏజెంట్ల వ్యాపారాన్ని పర్యవేక్షించాల్సిన సూపర్‌వైజర్లు కొందరు అవినీతిపరులతో చేతులు కలుపుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మార్కెట్ యార్డ్‌లో కమీషన్ ఏజెంట్ల దందా
చేసే వ్యాపారానికి చెల్లించే పన్నులో భారీ వ్యత్యాసం
చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: గ్రేటర్ పరిధిలోని మార్కెట్ యార్డుల్లో కొందరు కమీషన్ ఏజెంట్ల మాయాజాలంతో ప్రభుత్వానికి రావాల్సిన మార్కెట్ సెస్ కు గండిపడుతుంది. మార్కెట్‌లలో కమీషన్ ఏజెంట్ల వ్యవస్థలో రైతులనే కాదు ఇటు ప్రభుత్వాన్ని కూడా కొందరు కమీషన్ ఏజెంట్లు ఘోరంగా మోసగిస్తున్నారు. ఈమొత్తం వ్యవహారంలో కమీషన్ ఏజెంట్లకు కొందరు అధికారులు ములాఖత్ అవుతుండటంతో మార్కెట్ యార్డుకు రైతులు తీసుకువచ్చే ఉత్పత్తులను మార్కెట్ యార్డు గేటు వద్దనే నమోదు చేయాల్సి ఉంటుంది. కానీ ఏమార్కెట్‌లోనూ ఉత్పత్తులను తీసుకొచ్చే లారీల సంఖ్యను గానీ, ఉత్పత్తుల లెక్కలు గానీ, నమోదు చేయడంలోనే ఈఅవినీతి దందా మొదలవుతుంది. మార్కెట్ యార్డుల గేటు వద్దనే సరుకులను తేల్చడం,లారీలను లెక్కించిన తర్వాత, అది ఏకమీషన్ ఏజెంట్ వద్దకు వెళ్తుందని నమోదు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల ఏరోజు కమీషన్ ఏజెంట్ ఏరైతు ఉత్పత్తిని ఎంతకు అమ్మిపెట్టాడన్నది లెక్కించాల్సి ఉంటుంది. ఈలెక్కల ఆధారంగానే సదరు కమీషన్ ఏజెంట్ల వ్యాపారంపై మార్కెట్ కమీటీలు 1శాతం సెస్ (పన్ను) వసూలు చేయాల్సి ఉంటుంది. ఇలా రోజువారీగా ఆయా కమీషన్ ఏజెంట్ల వ్యాపారాన్ని లెక్కించడానికి ప్రత్యేకంగా ప్రతి మార్కెట్‌లోనూ సూపర్‌వై జర్లు ఉంటారు. కానీ వారిలో చాలామంది కమీషన్ ఏజెంట్లతో కుమ్మక్కై పోతున్నారు. దీంతో వారిలెక్కలు సరిగ్గా చూపించలేకపోతున్నారు. ఏటా నరంలోని అన్ని మార్కెట్‌లలో కలిపి దాదాపు రూ.30కోట్లకు పైగా ఆదాయాన్ని కోల్పోతున్నట్లు సమాచారం. ఈఅక్రమ కార్యకలాపాల వల్ల కొందరు కమీషన్ ఏజెంట్లు,మార్కెట్ కమీటీ సిబ్బంది లక్షల రూపాయలు అందినకాడికి దండుకుంటున్నారు.

ఎంట్రీల్లో కనిపించని పర్యవేక్షణ.. కమీషన్ ఏజెంట్ల అక్రమాలను కట్టడిచేసేందుకు ఆయా మార్కెట్ గేట్‌వద్దనే చెక్‌పాయింట్‌లను ఏర్పాటు చేసినా అవిచాలా మార్కెట్‌లలో కనిపించడం లేదు. ప్రత్యేకించి మార్కెట్ లలోని కార్యకలాపాలన్నీ తెల్లవారుజామునే ప్రారంభమవుతాయి. వివిధ జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుండి రైతులు ఉత్పత్తులను మార్కెట్‌లకు తరలిస్తారు. ప్రతి మార్కెట్ యార్డులోనూ ఎంట్రీ సమయంలోనే సరుకు తెచ్చే లారీలు, ట్రక్కులు రికార్డు చేయాల్సి ఉంటుంది. ఇందులో లారీ నెంబరు, అది ఏకమీషన్ ఏజెంట్ వద్దకు వెళ్తుంది..? ఏరైతు ఎక్కడి నుండి తీసుకువచ్చాడు. అన్న వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ కచ్చితంగా నమోదు చేస్తే కమీషన్ ఏజెంట్ల అక్రమాలను అరికట్టడానికి అవకాశం ఉంటుంది. కానీ మలక్‌పేట్, గడ్డిఅన్నారం వంటి మార్కెట్ల గేట్ వద్ద చెక్‌పోస్ట్ ఉన్నా అక్కడ కూడా పెద్దఎత్తున అవినీతి జరుగుతోంది. కొందరు కమీషన్ ఏజెంట్లను ఇక్కడి సిబ్బందిని మేనేజ్ చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక మిగిలిన మార్కెట్‌లలో వచ్చే లారీలను నమోదు చేయడం లేదు. కానీ ఆయా మార్కెట్‌లకు ఉన్నతాధికారులు రాకపోవడం కేవలం కిందిస్థాయి సిబ్బందే ఈవ్యవహారాన్ని పర్యవేక్షిస్తుండటంతో పెద్దఎత్తున అవినీతికితావిస్తోంది.

అక్రమ మార్గాలివే.. ప్రతి మార్కెట్‌లోనూ రైతులు తీసుకువచ్చే ఉత్పత్తులను అమ్మిపెట్టి వారికి గిట్టుబాటు ధర కల్పించాలన్న లక్ష్యంతో కమీషన్ ఏజెంట్ల వ్యవస్థ ఏర్పాటైంది. ప్రస్తుతం గ్రేటర్ పరిధిలోని కూరగాయల మార్కెట్‌లు గుడిమల్కాపూర్, ఎల్‌బీనగర్, మాదన్నపేట్, బోయిన్‌పల్లి వంటి మార్కెట్‌లతోపాటు గ్రెయిన్ మార్కెట్‌లయిన మలక్‌పేట్, ఉస్మాన్‌గంజ్, బేగంబజార్ ప్రస్తుతం కమీషన్ ఏజెంట్ల వ్యవస్థ కొనసాగుతుంది. వీరంతా కూడ రైతులకు వారు తీసుకువచ్చిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరకల్పించివారి నుండి 4శాతం కమీషన్ తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే ప్రతి ఏజెంట్ కూడా రోజువారిగా చేసే వ్యాపారంపై మార్కెట్ కమిటీకి 1శాతం సెస్‌ను చెల్లించాలి. ఒక్కో కమీషన్ ఏజెంటు కనీసం రోజుకు రూ.50 వేలకు తక్కువ వ్యాపారం చేయడు. కొందరైతే 4నుండి 5లక్షల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు.కానీ కొందరు కమీషన్ ఏజెంట్లు తాము చేసే వ్యాపారంలో 20నుండి 25శాతం మాత్రమే రికార్డుల్లో చూపిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల రోజూ లక్షరూపాయల వ్యాపారం నిర్వహించేవారు కేవలం 20నుండి 25వేలు మాత్రమే రికార్డుల్లో చూపించి మార్కెట్ సెస్‌ను చెల్లిస్తున్నారు.

తారక రత్నకు కన్నీటి వీడ్కోలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: నందమూరి తారకరత్న అంత్యక్రియలు జూబ్లీహిల్స్ శ్మశాన వాటికలో నందమూరి, నారా కుటుంబసభ్యులు, సినీరాజకీయ ప్రముఖుల ఆశ్రునయనాల మధ్యముగిశాయి. సోమవారం ఉదయం తారకరత్నపార్థివ దేహాన్ని అభిమానుల సందర్శనార్థం హైదరాబాద్ ఫిల్మ్‌ఛాంబర్‌లో ఉంచిన తరువాత అక్కడి నుంచి జూబ్లీహిల్స్ శ్మశానవాటికకు తరలించారు. శనివారం తారకరత్న కన్నుమూయగా.. సోమవారం సాయంత్రం సినీరాజకీయ ప్రముఖులు, నందమూరి కుటుంబ సభ్యులు, అభిమానుల ఆశ్రునాయనాల మధ్య అంత్యక్రియులు ముగిశాయి. మహాప్రస్థానంలో తారకరత్న భౌతిక కాయాన్ని నందమూరి కుటుంబ సభ్యులతో బాలకృష్ణ మోశారు. తారకరత్న తండ్రి నందమూరి మోహనకృష్ణ కుమారుడి అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు. జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో జరిగిన అంత్యక్రియలకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, నారాలోకేశ్, ఎంపి విజయసాయిరెడ్డి, బాలకృష్ణ, ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్ సహా పలువురు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

సాంకేతిక కారణాలతో మూడు రోజుల పాటు ఎంఎంటీఎస్ రైళ్లు రద్దు

మెట్టుగూడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: వివిధ సాంకేతిక కారణాలతో మూడు రోజుల పాటు 33ఎంఎంటీఎస్ రైళ్ల సర్వీసులను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్యరైల్వే ఓ ప్రకటనలో పేర్కొంది. లింగంపల్లి నుంచి హైదరాబాద్, హైదరాబాద్ నుంచి లింగంపల్లి, ఫలక్‌నూమా, సికింద్రాబాద్ లింగంపల్లి, లింగంపల్లి సికింద్రాబాద్, రామచంద్రాపురం ఫలక్‌నూమా, ఫలక్‌నుమా రామచంద్రాపురం, ఫలక్‌నుమా హైదరాబాద్ సర్వీసులను సోమవారం నుంచి బుధవారం వరకు నిలిపివేస్తున్నట్లు చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సిహెచ్.రాకేష్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సాయన్న మృతదేహానికి నివాళులు అర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు

సాయన్న కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: కిడ్నీ, ఇతర అనారోగ్య కారణాలతో మృతి చెందిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న మృతదేహాన్ని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు సోమవారం నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, కవులు, కళాకారులు, సాయన్న అభిమానులు, స్నేహితులు పెద్దసంఖ్యలో అశోక్‌నగర్‌లోని సాయన్న నివాసానికి రావడంతో రద్దీ ఏర్పడింది. పెద్దసంఖ్యలో వీవీఐపీలు రావడంతో చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి నేతృత్వంలో సిఐ సంజయ్‌కుమార్, ఎస్ఐల నేతృత్వంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్ర, పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్యరాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర గిరిజన, మహిళా, శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, తెలంగాణ రైతు సమన్వయ సమితి చైర్మన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపీలు వి.హన్మంతరావు, వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే ఎం. కోదండరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఎంఎస్.శ్రీనివాసరావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం సాయన్న పార్థివదేహాన్ని కార్ఖానాలోని గృహలక్ష్మి కాలనీకి అక్కడి స్థానికుల సందర్శనార్థం తరలించారు. సాయన్న అమర్‌హే.. పేదలపాలిటి పెన్నిది సాయన్న అంటూ అభిమానులు పెద్దఎత్తున నినాదాలు చేశారు.

మృదు స్వభావి ఎమ్మెల్యే సాయన్న-కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

కేంద్ర, పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. సాయన్న మృదుస్వభావి అని అన్నారు. పార్టీలకు అతీతంగా అందరితో సాయన్న కలివిడిగా స్నేహపూర్వకంగా వ్యవహరించే వారని అన్నారు.

ప్రజల మధ్య నిరాడంబరంగా ఉండే వ్యక్తి-మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

ప్రజల మధ్యనే నిరాడంబరంగా ఉండే వ్యక్తి ఎమ్మెల్యే సాయన్న పరమపదించడం చాలా బాధాకరమని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు కంటోన్మెంట్ ప్రజలకు ఎన్నో సేవలు అందించిన వ్యక్తి అనుకోకుండా మరణించడం దురదృష్టకరమని అన్నారు. సాయన్న భౌతికకాయానికి ఇంద్రకరణ్‌రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

స్నేహితుని మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

40 సంవత్సరాలకుపైగా స్నేహంగా ఉంటూ హఠాత్తుగా మరణించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న విషయాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ జీర్ణించుకోలేక పోతున్నారు. ఇద్దరు మిత్రులుగా పేరున్న వీరిరువురు ప్రతి విషయంలో ఒకరినొకరు చేదోడువాదోడుగా ఉండేవారు. సాయన్న మరణించిన నిమిషం నుంచి అంత్యక్రియల జరిగే వరకు ముఠాగోపాల్ అన్నీతానై కుటుంబ సభ్యులకు వెన్నంటి ఉంటూ నడిపించారు.

సాయన్న మృతిపట్ల కంటోన్మెంట్‌లో విషాదఛాయలు

దుఖ:సాగరంలో ప్రజలు, సాయన్నకు కన్నీటి వీడ్కోలు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న మృతి పట్ల కంటోన్మెంట్ నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నియోజకవర్గంలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు తరలివచ్చి ఎమ్మెల్యే సాయన్న భౌతికఖాయానికి పుష్పగుచ్ఛం అందజేసి నివాళులర్పించారు. కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ సోమశంకర్, సిఈఓ మధుకర్ నాయక్, నామినేటెట్ బోర్డు మెంబర్ జె.రామకృష్ణ, రాజ్య సభ సభ్యుడు సురేశ్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, సదాకేశవ రెడ్డి, జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, లోకనాథం, ప్రభాకర్, శ్యామ్, గౌరి శంకర్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్తాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ, టీ.ఎం. ఆర్.పి.ఎస్ అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, కాంగ్రెస్ నేతలు అద్దంకి దయాకర్, బొల్లు కిషన్, డిబి.దేవేందర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్య నారాయణ, మాజీ మంత్రి శంకర్ రావ్, మారేడ్‌పల్లి, తిరుమలగిరి తహశీల్దార్‌లు కె. మాధవిరెడ్డి, హసీనాబేగం, మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, మాజీ కార్పోరేటర్ ఆకుల రూప హరిక్రిష్ణ, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నరిన్సింహ్మ ముదిరాజ్, టిడిపి నేత ముప్పిడిగోపాల్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్, బిఆర్ఎస్ నేతలు ఎం.ఎన్.శ్రీనివాస్, కురుమ చలం, జయసింహా, ముప్పిడి మధుకర్, పనస సంతోష్, సంతోష్ యాదవ్, దేవులపల్లి శ్రీను, సదానంద్ గౌడ్, నాగినేని సరిత, కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకులు ఎన్.శ్రీగణేష్, పిడమర్తిరవి, మన్నెక్రిషాంక్, గజ్జెల నాగేశ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇం.చంద్రశేఖర్, టీ.యుడబ్ల్యుజె కార్యదర్శులు రామడుగు వెంకట్, రవిచంద్ర, మారేడ్‌పల్లి యాదవ సంఘం సి.క్రిష్ణ యాదవ్ (గొల్లకిట్టు)లతో పాటు కాంగ్రెస్, బిజెపి, టిడిపి, బిఎస్‌పి, ఎమ్మార్పీఎస్ వంటి వివిధ పార్టీలకు చెందిన వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సాయన్నకు కన్నీటి వీడ్కోలు పలికారు. కంటోన్మెంట్‌లో ఆయన చేసిన సేవలను కొనియాడుతూ దుఖ:సాగరంలో మునిగిపోయారు.

దళిత ఎమ్మెల్యేను అవమానపర్చిన ప్రభుత్వం.. బిఆర్ఎస్ అధికార పార్టీకి చెందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న 5 పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియలు అధికార లాంఛనాలతో నిర్వహించకపోవడం దళిత జాతికి అవమానం జరిగిందని వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్, టిడిపి నేత ముప్పిడిగోపాల్‌లు తెలిపారు.

ఆందోళన కారులను శాంతింపజేసిన సాయన్న కుటుంబ సభ్యులు

అధికార లాంఛనాలతో సాయన్న అంత్యక్రియలు జరుపకపోవడంతో దళిత సంఘాలు గంటపాటు ఆందోళన నిర్వహించారు. దీంతో అంత్యక్రియలు జరపడంలో సమయం ఆసన్నమైందని, ఈ అంశంపై రాద్ధాంతం చేయకూడదని సాయన్న కుమార్తెలు విజ్ఞప్తి చేయడంతో ఆందోళన విరమించుకున్నారు.

అంత్యక్రియలు ముందుండి జరిపించిన మంత్రి తలసాని, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియలు సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎమ్మెల్యే సాయన్న క్యాంప్ ఆఫీస్ వద్ద మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ దగ్గరుండి అంతియ యాత్ర, అంత్యక్రియలు జరిపించారు.

అవినీతి, అక్రమాలను ప్రజల ముందుకు తెచ్చే కార్యక్రమమే 'ప్రజాగోస-బిజెపి భరోసా'

బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

ప్రసంగిస్తున్న బిజెపి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజల ముందుకు తెచ్చే కార్యక్రమమే 'ప్రజాగోస-బిజెపి భరోసా' కార్నర్ సమావేశాల ముఖ్యోద్దేశమని బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. సోమవారం గాంధీనగర్ డివిజన్‌లోని ఎస్సార్టీ, టిఆర్టీ శక్తి కేంద్రంలో 'ప్రజాగోస-బిజెపి భరోసా' కార్నర్ సమావేశం నిర్వాహకులు, ఎస్సార్టీ, టిఆర్టీ శక్తి కేంద్రం ఇంచార్జ్ నవీన్‌కుమార్, బూత్‌నెంబరు 15,16,17 అధ్యక్షులు సాయి,మనీష్, జీవన్ ఆధ్వర్యంలో జరిగింది. స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మహాంకాళి జిల్లా ఇంచార్జ్ ఎన్.నమోజీ, పార్టీ నియోజకవర్గం కన్వీనర్ రమేశ్‌రామ్, నగర బిజెపి నేత ఎ.వినయకుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు సికె.శంకర్, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నేతలు దామోదర్, శ్రీకాంత్, నరేందర్, తులసీ, మంగమ్మ, సంయుక్త రాణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజల పట్ల అవలంభిస్తున్న అప్రజాస్వామిక రాజకీయ చర్యలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అప్పటి టిడిపి ప్రభుత్వంతో పోరాటం చేసి ఎస్సార్టీ, టిఆర్టీ ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వారి నివాసాలను వారికే సొంతం చేసిన ఘనత బిజెపి పార్టీకే దక్కుతుందన్నారు. నిరుద్యోగ యువతీయువకుల కోసం నగర కేంద్ర గ్రంథాలయంలో తన హయాంలోనే రూ.5కే భోజనం ఏర్పాటు చేయించడం జరిగిందని, యువతకు గ్రంథాలయంలో అవసరమైన పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ముషీరాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న ముఠాగోపాల్ ప్రజలకు ఒక్క అభివృద్ధి పనైనా చేశారా అని ప్రశ్నించారు. గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ మాట్లాడుతఊూ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న డాక్టర్ లక్ష్మణ్ అభివృద్ధిని ప్రజలఉ గమనిస్తున్నారని, ఇందులో భాగంగానే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఆరు డివిజన్‌లలో ఐదు డివిజన్‌లలో బిజెపి అభ్యర్థులను గెలిపించారని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా బిజెపికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

భద్రతకు అత్యంత ప్రాధాన్యత కల్పించి క్షేత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలి
జీఎం అరుణ్‌కుమార్ జైన్

మాట్లాడుతున్న జీఎం అరుణ్‌కుమార్ జైన్

తార్నాక, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: భద్రతకు అత్యంత ప్రాధాన్యత కల్పించి క్షేత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని జీఎం అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. రైల్వే బోర్డు ఆదేశాల మేరకు సోమవారం దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సికింద్రాబాద్ రైల్ నిలయంలో ఇంటిన్సివ్ సేఫ్టీ డ్రైవ్‌పై సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రత నిర్వహణకు సంబంధించిన నియమాలను పాటించేందుకు సిబ్బంది చరుకుదనంతో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జీఎం జోన్ మొత్తం ఆరు డివిజన్ల అధికారులతో మాట్లాడారు. లాబీలు,నిర్వహణ కేంద్రాలు, పని ప్రదేశాల వద్ద ఆకస్మిక క్షేత స్థాయిలో తనిఖీలు చేపట్టాలని మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని జీఎం సూచించారు. క్షేత స్థాయిలో సిబ్బందితో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకొని వాటిని అధికారులు పరిష్కరించాలని సూచించారు. అనంతరం జోన్‌లో చేపడుతున్న అమృత్ భారత్ స్టేషన్ల ప్రాజెక్టు స్థితిగతులపై జీఎం అరుణ్‌కుమార్ జైన్ సమీక్షించారు. ఆయా రైల్వే స్టేషన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. అమృత్ భారత్ స్టేషన్ల ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విజయవాడ, గుంటూరు, సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్‌లకు చెందిన డీఆర్ఎంలు వీడియో కాన్ఫరెన్స్ ద్వార పాల్గొన్నారు.

అంబర్‌పేటలో త్వరలో నేరవెరబోతున్న ఫైర్ ఇంజన్ కల

ఎమ్మెల్యేకు అనుమతి పత్రాలను అందజేస్తున్న అధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: గత కొన్ని సంవత్సరాలుగా అంబర్‌పేట నియోజకవర్గంలోని ప్రజలు ఎదురు చూస్తున్న ఫైర్ ఇంజన్ కల త్వరలో సాకారం కాబోతున్నది. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకొని సమస్యలను అంబర్‌పేట నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా కాలేరు వెంకటేష్ బాధ్యతలు చేపట్టిన నాలుగేళ్ళ కాలంలో అన్నిరంగాలలో నియోజకవర్గం అభివృద్ధి దిశగా దూసుకుపోతు అంబర్‌పేట ముఖచిత్రం మారబోతున్నది. ముఖ్యంగా అంబర్‌పేటలోని పలు ప్రాంతాలలో తరుచు అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని ముఖ్యంగా ఎండాకాలంలో ఈ అగ్ని ప్రమాదాల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఈ సంఘటనతోపాటు ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కూడా జరుగుతున్నది. అగ్ని ప్రమాదాల నివారణకు ప్రస్తుతం మలక్‌పేట, తార్నాక ప్రాంతాల నుంచి మాత్రమే ఫైర్ ఇంజన్‌లు అందుబాటులో ఉన్నాయి. అవి కూడా అక్కడ, ఇక్కడ నుంచి వచ్చే వరకు జరగాల్సిన నష్టం కాస్త జరిగిపోతున్నది. దీంతో అంబర్‌పేటి నియోజవర్గ కేంద్రంలో ఫైర్ సేషన్‌ను ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్ కోనసాగుతున్నది. ఈ ప్రధాన సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రత్యేక చోరవతో రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న ఫైర్ స్టేషన్‌ల జాబితాలో అంబర్‌పేటను చేర్చింది. ఇందుకు సంబందించి సోమవారం అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఏరియా ఫైర్ అధికారి వెంకటేష్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు కొత్త ఫైర్ స్టేషన్‌కు సంబంధించిన అనుమతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గ కేంద్రమైన సిపిఎల్ సమీపంలో త్వరలో స్థల సేకరణ చేపట్టి భవన నిర్మాణ పనులు చేపడతామని చెప్పారు. డబుల్ యూనిట్లతో ఏర్పాటు చేసే ఈ అగ్నిమాపక కేంద్రంలో ఎంతటి మంటలైనా అర్పగలిగే రెండు అధునాతన ఫైర్ ఇంజన్లు, ఒక అసిస్టెంట్ జిల్లా ఫైర్ అధికారి, ఇద్దరు సేష్టన్ ఫైర్ అదికారులు, నలుగురు లీడింగ్ ఫైర్ మెన్లతోపాటు మొత్తం 34 మంది సిబ్బందితో త్వరలో ఫైర్ స్టేషన్‌ను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా ఎస్.ఛాయాదేవి ఎన్నిక

సైఫాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: సిపిఐ హైదరాబాద్ జిల్లా నూతన కార్యదర్శిగా ఎస్.ఛాయాదేవి ఎన్నికైనారు. సహాయ కార్యదర్శుగా కమతం యాదగిరి, బి.స్టాలిన్‌లు గత కొంత కాలంగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం కార్యదర్శిగా కొనసాగుతున్న ఇ.టి.నర్సింహా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా ఎన్నికయిన నేపథ్యంలో నూతన కార్యదర్శి ఎన్నిక జరిగింది. హైదరాబాద్ జిల్లాకు సిపిఐ కార్యదర్శిగా ఒక మహిళ ఎన్నికకావడం ఇదే తొలిసారి. మూడు దశాబ్దాలుగా సిపిఐలో కొనసాగిన ఛాయాదేవి అనేక ఉద్యమాల్లో పాల్గొని విశేషమైన సేవలు అందించారు.

ఉత్సాహంగా సాగిన క్లబ్‌రన్ మారథాన్
విజేతలుగా నిలిచిన సురేంద్ర, రాము



క్లబ్‌రన్‌లో పాల్గొన్న రన్నర్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: యూనివర్సిటీ ఆఫ్ హైదరా

రాధాకృష్ణ దేవాలయంలో రుద్రాభిషేకం

రాధాకృష్ణ దేవాలయంలో రుద్రాభిషేకంలో పాల్గొన్న భక్తులు

మెహిదీపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : కార్వాన్ రాంసింగ్‌పుర లోని రాధాకృష్ణ దేవాలయంలో సోమవారం శ్రీగాయత్రి పురోహిత వేద విద్యార్థుల ఆధ్వర్యంలో మహావ్యాస పూర్వక రుద్రాభిషేకంను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం లోని శివలింగానికి పాలభిషేకం నిర్వహించి పూజలను ప్రారంభిం చారు. ఈ పూజల్లో కార్వాన్ పరిసర ప్రాంతాల్లోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ పరిస రాలన్ని భక్తులతో సందడిగా మారాయి. ప్రత్యేక పూజల్లో వేదపండి తులు మార్నూరి నరసింహ్మాచార్యులు, సభాపతి గోపిరాజ్ శర్మ, సంతోష్ శర్మ, విశ్వనాథ్ శర్మ, మణిశర్మ, శరత్‌శర్మ, మజ్జనారా యణశర్మ, ఫణిశర్మ, నరేశ్‌శర్మ, శంకరదత్తశర్మ, కుటుంబ శాస్త్రిలతో పాటు దేవాలయ చైర్మన్ బాల్‌రాజ్, నాగరాజు, కుమార్, శివకుమార్, అయిందాల యాదగిరి, కత్తెర సత్యనారాయణ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి: పి.విజయారెడ్డి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన యాత్ర నేతృత్వంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టిన హాత్‌సిహాత్ పాదయాత్రలో భాగంగా బస్తీల, కాలనీలలో గత వారం రోజులుగా పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై దృష్టిని కేంద్రీకరిస్తున్నారు టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పం చుతూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధాన సమస్యలపై అధిక శాతం ఫోకస్ చేస్తామని విజయారెడ్డి సూచిస్తున్నారు. ప్రస్తు తం తమ ఆధీనంలో వాటి పరిష్కారమార్గం కోసం కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొంటున్నారు. ఈమె పాదయాత్రలో మాజీ కార్పొరేటర్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొంటున్నారు.

విద్యార్థులు ట్రాఫిక్‌పై అవగాహన కలిగి ఉండాలి

ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఎసిపి శంకర్ రాజు

ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న ఎసిపి

అల్వాల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్‌పై అవగాహన ఉండాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఎసిపి శంకర్ రాజు తెలిపారు. సోమవారం అల్వాల్ కానాజీగూడ లోని ఎస్ఆర్ డిజి పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమ నిబంధనలకు సబంధించిన అంశాలులో ఎసిపి అవగాహన కల్పించడం జరిగింది. వాహనాలు డ్రైవింగ్ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ట్రాఫిక్‌లో అనుసరించాల్సి పద్దతులను వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా పట్టుబడితే విధించే శిక్షలను తెలిపారు. నిబంధనలు బేఖాతరు చేయడం ద్వారా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్యను చెప్పారు. నిర్లక్ష్యంగా వాహనాలు నపడం నిబంధనలు పాటించక పోవడం వలన రోడ్లపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు ట్రాఫిక్‌పై ఉన్న అనుమానా లను ప్రశ్నలు అడగడం ద్వారా నివృతి చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపల్ మంజుల రెడ్డి ట్రాఫిక్ విభాగానికి చెందిన అబ్దుల్ మజీద్ ఖాన్ నర్సింహ ఇతరులు పాల్గొన్నారు.

వేతన సవరణ ఉద్యమాన్ని విజయవంతం చేయాలి

తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ

జేపీసీ సమావేశంలో సాయిబాబు, రత్నాకర్‌రావు, సదానందం తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: విద్యుత్ ఉద్యోగులకు రావల్సిన నూతన పిఆర్‌సిపై సంవత్సరకాలం పూర్తికావస్తున్నప్పటికీ యాజమాన్యం నుంచి ఎలాంటి స్పష్టత లేకపోవడంతో, విద్యుత్ ఉద్యోగ సంఘాలు ఉద్యమబాటకు సిద్ధమయ్యాయి. ఈమేరకు హైదరాబాద్‌లోని 1104 కార్యాలయంలో జేఏసీ నేతలు సమావేశమై సుదీర్ఘ చర్చల అనంతరం ఉదనయమకార్యాచరణకు నాందిపలికారు. ఈనేపథ్యంలో ఫిబ్రవరి 21,22తేదీల్లో సర్కిల్ లెవల్ మీటింగ్స్, 24,25 ,28తేదీల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన, మార్చి 1,2తేదీల్లో డివిజన్ ఆఫీస్, జనరేటింగ్ స్టేషన్‌లవద్ద భోజన విరామ సమయాల్లో ప్రదర్శన, మార్చి 3,4తేదీల్లో సర్కిల్, కార్పొరేట్ కార్యాలవద్ద ప్రదర్శన, 8నుంచి 23వరకు రిలే నిరాహా రదీక్షలు, 14న కెటిపిఎస్ వద్ద నిరసనసభ, 17న వరంగల్ నిరసనసభ, 21న హైదరాబాద్‌లో నిరసన సభ నిర్వహించడంతో పాటు మార్చి 24న విద్యుత్ సౌధలో మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. కావున టిఎస్‌పిఈజేఏసీ లోని యూనియన్లు, అసోసియేషన్ల నాయకులు తమ వంతు బాధ్యతలో భాగంగా కార్యక్రమాలు జయప్రదం చేయాలన్నారు. ఈసమావేశంలో జేఏసీ చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్‌రావు, కోచైర్మన్ శ్రీధర్, వజీర్, కరుణాకర్‌రెడ్డి, నాగరాణి, సదానందం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సాయన్న అంతిమయాత్రలో పాల్గొన్న కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే, మంత్రి శంకర్‌రావు తదితరులు

ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం

ఉన్నతాధికారులతో సమావేశమైన మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, ఫిబ్రవరి20 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కార్పొరేటర్లు, ఉన్నతాధికారులతో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్‌యార్డు, ఎస్ఎన్‌డీపి నాలా నిర్మాణాలు, రోడ్డు వర్క్స్, డ్రైనేజీ, రోడ్డు విస్తరణ, బస్తీ దవాఖాన, వైకుంఠధామం, శానిటేషన్, ఓపెన్ జిమ్స్, క్రీడా ప్రాంగణం, పట్టణ అభివృద్ధి, పార్కు అభివృద్ధి పనులు తదితర అంశాలపై మేయర్ అధికారులతో సుధీర్ఘంగా చర్చించారు. అభివృద్ధి పనులన్ని నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు మేయర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జీ కమిషనర్ రామకృష్ణారావు, కార్పొరేటర్లు విజయలక్ష్మీ, చిట్ల దివాకర్, కాసాని సుధాకర్ ముదిరాజ్, శ్రీరాములు, ఎస్ఎంసీ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

15వ రోజుకు చేరుకున్న హాఫ్ సే హాఫ్ జోడో

గడప గడపకు తిరుగుతూ ప్రచార చేస్తున్న కొలన్ హన్మంతరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో టీపిసిసి అధికార ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి ప్రారంభించిన హాఫ్ సే హాఫ్ జోడో కార్యక్రమం సోమవారంతో 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కొలన్ హన్మంతరెడ్డి సూరారం డివిజన్ పరిధిలో రామకృష్ణ నగర్ చౌరస్తా, సోనియాగాంధీ నగర్, హమీద్‌బస్తీ, లక్ష్మీనగర్, సూరారం విలేజ్, విశ్వకర్మ కాలనీలలో గడప గపకు తిరిగి హాఫ్ సే హాఫ్ జోడో స్టిక్కర్లను అంటించి కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపి, బిఆర్ఎస్ పార్టీల ధ్వంధ్వ నీతిని, మోసపూరిత హమీలతో ప్రజలకు చేసిన అన్యాయాలను తెలియజేయడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షు డు శ్రవణ్‌కుమార్, దళిత సేన అధ్యక్షుడు జేమ్స్, నాయకులు సంజీవరెడ్డి, పండరీరావు, సంతోష్‌ముదిరాజ్, శ్రీశైలంయాదవ్, సంపంగి, వెంకటేష్, వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, నవీన్, అబ్బాస్, సలీం, సోహైల్, సురేందర్‌రెడ్డి, సురేష్, మల్లేష్, యాదమ్మ, బేగం, హసీనా, అన్నపూర్ణ, వరలక్ష్మి, మణెమ్మ, సువర్ణ, మంజుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియాలో చదవాలనుకునే విద్యార్థులకు అవకాశం

హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: ఆస్ట్రేలియాలో ఉన్నత విద్యఅభ్యసించి స్థిరపడాలనుకునే విద్యార్థుల కోసం మంగళవారం అస్ట్రేలియా అడ్మిషన్స్‌డే నిర్వహి స్తున్నట్లు యునిఎక్స్‌పర్ట్ తెలంగాణ హెడ్ ఉమా తెలిపారు. ఈమేరకు సోమాజి గూడలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ ఈఅడ్మిషన్‌డేలో ఆస్ట్రేలియాకు చెందిన 25కిపైగా యూనివర్సిటీలు పాల్గొం టాయని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వీసా రిక్రూట్‌మెంట్ ,అడ్మిషన్, స్కాలర్‌షిప్, లాంగర్ స్టడీబ్యాక్ తదితర అంశాలను నేరుగా యూని వర్సిటీ ప్రతినిదులతో మాట్లాడి తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు. అడ్మిషన్ గ్యారెంటీతోపాటు విద్యార్థులు 50శాతంపైగా స్కాలర్‌షిప్, ఆరు సంవత్సరాల వర్క్‌వీసా, టెస్ట్‌పిఆర్ ఆర్హన్‌ను పొందుతారని తెలిపారు. ఇంటర్ ,డిగ్రీ ,బిటెక్ విద్యార్థులు ఎవరైనా పాల్గొనవచ్చునని ఆమె పేర్కొన్నారు.

అమావాస్య రోజు భవన నిర్మాణ కార్మికులు పనులను బంద్ చేయాలి

హెచ్ఎఫ్‌నగర్‌లో భవన నిర్మాణ కార్మికుల కార్యాలయం వద్ద గుర్తింపు కార్డులను అందజేస్తున్న అసోసియేష్ అధ్యక్షులు మహ్మద్ అహ్మద్

యూసుఫ్ గూడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : అమావాస్య రోజున విధిగా భవన నిర్మాణ కార్మికులు పనులను బంద్ చేయాలని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ్మద్ అహ్మద్ అన్నారు. సోమవారం అమవాశ్య సందర్భంగా హెచ్ఎఫ్‌నగర్ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దాదాపు 12వేల మంది వరకు కార్మికులు ఉన్నారని తమకు కార్యాలయం కోసం స్థలం కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డిలను కోరారు. అదేవిధంగా సెంట్రింగ్ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రస్తుతం రూ.6.20లక్షలు ఇస్తున్నారని దానికి రూ.10లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికులకు మాత్రమే ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రమాద భీమూ అందజేస్తున్నారని ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులకు కూడా ప్రమాదవ భీమా అందేలా ప్రభుత్వం చర్యలుతీసు కోవాలని కోరారు. కార్మికు లంతా తమ హక్కులను సాధించుకునేందుకు సంఘటితంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ యాదగిరి, సయ్యద్ ఫారుక్, కొలనుకృష్ణ, బండారి, చైతన్ శీను, సింగారి శ్రీనివాస్, రహీమ్, ముజీబ్ పాల్గొన్నారు.

పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలి : బిజెపి

కోకాపేట్‌లో ఏర్పాటు చేసిన బిజెపి కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి

నార్సింగి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : ఏకపక్షంగా పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. నార్సింగి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ అధ్యక్షతన సోమ వారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో బిజెపి కార్నర్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుదర్శన్ మాట్లాడుతూ ప్రజలపై ఎడాపెడా పన్నుల భారాన్ని మోపుతూ వారిని అవస్థల పాలు చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. చారాన కోడీకి బారానా మసాల అన్న ట్లు తెలంగాణ సర్కారు గోరంత చేసి కొండంత ప్రచారం చేసుకోవడం సిగ్గుచేట న్నారు. ప్రజలకు మౌళిక వసతులు మెరుగు పర్చడంపై దృష్టి సారించాలని, దేశం, దర్మం కోసం పని చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. సర్కారు భూములను కాపాడి భావి పౌరుల కోసం భద్రపర్చకుండా కోకాపేట్‌లో ఉన్న వందలాది ఎకరాల భూమిని తెగనమ్ముకోవడం దారుణమన్నారు. బిజెపి నాయకులు ప్రజల ఇబ్బందులపైనే పోరాటాలు చేయాలని, నిత్యం ప్రజల మధ్యనే ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అంజన్ కుమార్‌గౌడ్, డి.లక్ష్మీనా రాయణ, బుచ్చిరెడ్డి, నాగేష్, శ్రీనివాస్‌చారి, గోవిందిగారి శివరాజ్, మెండె నాగేష్, మల్లేష్ యాదవ్, భూత్ అధ్యక్షులు చెన్నయ్య, విక్కి, వేణుగోపాల్‌రెడ్డి, ప్రభాకర్, కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ కాలనీలో నూతన రోడ్డు పనులు ప్రారంభం

నిజాంపేట్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ రేణుక ఎల్లమ్మ కాలనీకి మంజూరైన నిధులతో సోమవారం నూతన రోడ్డు పనులను కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నా నని, ఇచ్చిన హమీలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మేయర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, ఫిబ్రవరి20 ప్రభాతవార్త: 33/11కేవీ మల్లంపేట్, నిజాంపేట్ సబ్‌స్టేషన్ల పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించుటకై మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. నిజాంపేట్ సబ్‌స్టేషన్ 11కేవీ రాజధాని, బండారి లేఅవుట్ ఫీడర్ల పరిధిలోని నిజాం పేట్ గ్రామ పంచాయతి రోడ్డు, రెడ్డి అవెన్యూ, ఆదిత్యలాగూన్ తదితర ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ ఉండదు. 11కేవీ బండారి లేఅవుట్ ఫీడర్ పరిధిలోని బండారి లేఅవుట్‌రోడ్డు నెంబర్ 1-4,5ఎ,6ఎ,7ఎ,8ఎ,9ఎ తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్‌ఉండదు. అదే విధంగా 11కేవీ మల్లంపేట్ ఫీడర్ పరిధి లోని కేఆర్‌సీఆర్ కాలనీ రోడ్డు నెంబర్1,6 ప్రాంతంలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, రెయిన్‌బో కాలనీ, బ్లాక్ డైమండ్ కాలనీ, ఇందిరానగర్, ఐడీపీఎల్ కాలనీ తదితర ప్రాం తాలలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండదు. కావున విద్యుత్ వినియోగ దారులు గమనించి సహకరించాలని విద్యుత్ అధికారులు కోరుతున్నారు.

బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్

బేగంబజార్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్‌గా భారతీయ జనతా పార్టీ పక్షాన నియమితులైన బేగంబజార్ డివిజన్ కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్ మర్యాద పూర్వకంగా తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను కలిశారు. ఈసందర్భంగా బండి సంజయ్‌ను కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్ శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

గోశాలల్లో ఆవులకు ఆహారం వేసిన నాయకులు

గోవులకు గడ్డివేస్తున్న భజరంగ్‌సేనా ఉపాధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మన్‌రావుగుప్త తదితరులు

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: గోషామహాల్ నియోజకవర్గంలో ఉన్న గోశాలల్లో ఆవులకు భక్తులకు తమకు తొచ్చిన విధంగా ఆహారాన్ని అందచేశారు. ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఇమ్లీబన్‌లోని గోశాలల్లో గోవులకు భజరంగ్‌సేనా ఉపాధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త గడ్డివేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ప్రతినిధులు ఎస్ రంజనీ, సూర్యకళ్లా, రాజేందర్, సవితా జైస్వాల్, అరుణ్‌కుమారి, అరున్‌సింగ్ అనిరుద్‌అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీ దొంగలను పట్టుకున్న పోలీసులు

గన్‌ఫౌండ్రి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: నగరంలోని వేర్వురు పోలీస్ స్టేషన్ ప్రాంతాలల్లో ట్రాఫిక్ సిగ్నల్ బ్యాటరీలను దొంగతనం చేస్తున్న తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అబిడ్స్ పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు అదుపులోకి తీసుకున్నారు. అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ బి.ప్రసాదరావు కథనం ప్రకారం.. షేక్‌అజీముద్దీన్ ఎలియాస్ అజీం, జె.మద్దిలేటిలు అబిడ్స్, బేగంబజార్, బేగంపేట్, కాచిగూడ, లంగర్‌హౌజ్, హాబీబ్‌నగర్, గోపాలపురం, మలకపేట్, షాహినాయత్ గంజ్, సైఫాబాద్, చైతన్యపురి పోలీస్‌స్టేషన్ల పరుధుల్లో ట్రాఫిక్ సిగ్నల్‌బ్యాటరీలు26 పెద్దబ్యాటరీలు, 48మంది చిన్నబ్యాటరీలను దొంగలించారు. సుమారు 5లక్షల రూపాయల విలువ ఉంటుందన్నారు. ఈ కేసును అబిడ్స్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బ్యాటరీ దొంగలను పట్టుకో వడంలో ప్రత్యేక చొరవ చూపిన ఎస్ఐలు ఎన్.నాగేంద్‌గౌడ్, కె.నిరంజన్, కానిస్టేబుళ్లు రాజ్‌కుమార్, రతన్, రవికుమార్‌యాదవ్‌లను ఇన్‌స్పెక్టర్ బి.ప్రసాదరావు అభినందించారు.

సిరాజ్ మృతి చాలా బాధాకరం : మంత్రి తలసాని

బీఆర్ఎస్ నాయకులు జాఫ్రీ మసీదు అధ్యక్షులు సయ్యద్ సిరాజుద్దీన్ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : సిరాజ్ మృతి చాలా బాధాకరమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. సనత్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాఫ్రీ మసీదు అధ్యక్షులు సయ్యద్ సిరాజుద్దీన్ గత కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించారు. సోమవారం మంత్రి శ్రీనివాస్ యాదవ్ సనత్‌నగర్‌లోని జాఫ్రీ మసీదులో సిరాజ్ పార్థివదేహం వద్ద నివాళులర్పించి కుటుంబసభ్యుల ను పరామర్శించి ప్రగాఢ సాను భూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ బీఆర్ఎస్ అధ్యక్షులు కొలన్ బాల్‌రెడ్డి, రాజేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు 15 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి : విద్యార్థినేతలు

తార్నాక, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: రాష్ట్ర సాధన కోసం జీవితాలను ఫణంగా పెట్టి పోరాడిన 2009 విద్యార్థి ఉద్యమ కారులకు అన్ని రాజకీయ పార్టీలు 15శాతం టికెట్లను కేటాయించాలని విద్యార్థి ఉద్యమ కారులు సమావేశంలో తీర్మానించారు. సోమవారం ఓ.యూ గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన సమావేశం లో విద్యార్థి నేతలు పెద్ద ఎత్తున పాల్గొని డిమాండ్లు, హక్కులపై గళమెత్తారు. 2009 విద్యార్థి ఉద్యమ నేతలు విద్యా సంవత్సరాలను కోల్పో యి, ఉద్యోగాలు లేక రాజకీయాల్లో భంగపడి, కుటుంభాలను పోషించుకోలేని స్థితిలో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ కారులన గ్రీవెన్స్ సెల్, సహాయ నిధిని ఏర్పాటు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు, ప్రసంశాపత్రా లను, ఆరోగ్య కార్డులను ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన అమర వీరుల కుటుంబాలతో పాటు బ్రతికి ఉన్న ఉద్యమకారుల వెతలను అన్ని రాజకీయ పార్టీలు పట్టించుకొని తగిన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని కోరారు. విద్యా ర్థి ఉద్యమ కారుల స్వీయ చరిత్రను బుక్‌రూపంలో తెచ్చి ఉద్యమ ఆకాంక్షలను ప్రజలకు తెలియజేసేలా కార్యచరణ తీసుకురావాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో డా. వట్టికూటి రామారావుగౌడ్, రాసవెంకట్ ముదిరాజ్, పు ప్పాల మల్లేష్, నెహ్రూనాయక్, దత్తాత్రేయ, సాంబశివగౌడ్, కోట శ్రీనివాస్ గౌడ్, కైలాష్ నేత, కేతూరి వెంకటేష్, దుర్గం భాస్కర్, విజయ్‌కుమార్, నిర్జన రమేష్, సత్య, సంజీవ్, సంపత్ నాయక్, దయాకర్, సమ్మయ్య, అశోక్ యాదవ్, సలీం పాష, వరంగల్ రవి, కొత్తపల్లి తిరుపతి, బెల్లెట్ కృష్ణ, శ్రీకాంత్ నేత, రవీంద్రనేత, పోశెట్టి, గాదేవెంకట్, శంకర్, ఆశప్ప, పల్లెర్ల సుధాకర్, డా. వీరు యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: అంగన్‌వాడీ కేంద్రాలు విధులు నిర్వహిస్తున్న కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలనివారు కోరారు. ఈమేరకు ఘట్‌కేసర్ మండల కార్యాలయంలో సోమవారం ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిని కలిసిన అంగన్‌వాడీ టీచర్లు వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాలో టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపిపి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల సవరణలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం బిఎల్‌ఓలుగా బాధ్యతలు అప్పగించిందని విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని వారు కోరారు. ఆరోగ్యలక్ష్మి ద్వారా గర్భిణీలకు, బాలింతలకు ఇచ్చే భోజనం టిహెచ్‌ఆర్ రూపం లో సరుకులు ఇంటికి ఇచ్చేవిధంగా చూడాలని పేర్కొన్నారు. సరుకులు, కూర గాయల ధరలు పెంచడం, బిల్లులు ప్రతినెలా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఉజ్జయిని మహంకాళినగర్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించండి

మంచినీటి సమస్యలను ఎమ్మెల్యే గాంధీకి తెలుపుతున్న స్థానికులు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : ఉజ్జయిని మహంకాళి నగర్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్ సోమవారం ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఉజ్జయిని మహంకాళి నగర్‌లో మంజీరా వాటర్ సమస్యగా ఉందని నీళ్ళు వస్తున్నా సరైన ప్రెజర్ తక్కువగా ఉండటంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని సమస్య ను కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యా దపూర్వకంగా కలిసి సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని కాలనీ ఎత్తులో ఉండడం వల్ల ప్రెజర్ తక్కువగా వచ్చే అవకాశం ఉందని అన్నారు. దానికి అనుగుణంగా ప్రత్యామ్యాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని హా మి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాశినాథ్‌యాదవ్, చాగంటి అశోక్, సైదు లు, కృష్ణ, చంద్రశేఖర్, కోటిరెడ్డి, వెంకటేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి నియో

అక్రమంగా ప్రభుత్వ భూములు అమ్మకానికి పెట్టొద్దు

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ధర్నాచౌక్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: అక్రమంగా ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టటం వంటి చర్యలను తెలంగాణ ప్రభుత్వం మానుకోవాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా హితవు పలికారు. సోమవారం లోయర్ ట్యాంక్ బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా హైదరాబాద్ నగర శివార్లలో ప్రభుత్వ స్థలాలను తెలంగాణ ప్రభుత్వం విక్రయించి, భవిష్యత్ తరాలకు అంధకారాన్ని మిగులుస్తోందని ఆరోపించారు. తమ బినామీల అక్రమ భూములను క్రమబద్ధీకరించుకోవాలనే దురుద్దేశ్యంతో కేసీఆర్ క్రమబద్ధీకరణ అంటూ కొత్త నాటకానికి తెర లేపారని విమర్శించారు. అప్పులతో రాష్ట్రాన్ని దివాలా తీయించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టటం విచారకరమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందని, అందుకే ఆదాయ మార్గాలను వెతుకుతూ భూముల క్రమబద్ధీకరణ అంటూ పేదలను మోసం చేస్తోందని మండిపడ్డారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి బాలరాజ్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రచారి, జోగిందర్‌సింగ్ పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా మందిరం వార్షికోత్సవ వేడుకలు

దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : ఆల్విన్‌కాలనీ డవిజన్‌లోని సాయినగర్ కాలనీలో గల శ్రీ సాయిబాబా మందిరం 26వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎన్.కపిల్‌రాజు, ప్రధానకార్యదర్శి ఎల్.నరేందర్‌రెడ్డి, కమిటీ సభ్యులు సురభి రమేష్‌ల ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 108 కళాశాలతో స్వామివారికి కలశపూజ నిర్వహించి అభిషేకం చేశారు. పరిసర ప్రాంత ప్రజలకు మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి దాతలుగా వ్యవహరించిన వారికి ఆలయ కమిటీ అధ్వర్యంలో ప్రత్యేకంగా సన్మానించారు. సాయంత్రం బాబా పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమం పురవీధులలో ఘనంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుభాష్‌రెడ్డి, సత్యవర్ధన్‌రావు, సుబ్బారెడ్డి, చంద్రశేఖర్‌రావు, సుధాకర్‌రెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఒయులో ముగిసిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

సంత్‌సేవాలాల్ జయంతి వేడుకల్లో వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ తదితరులు

తార్నాక, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: భోగ్ బండారోతో ఒ.యూలో మొదలైన గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు సోమవారం ఠాగూర్ ఆడిటోరియంలో ముగిసాయి. ఎస్సీ,ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ.మంగు నాయక్ ఆధ్వర్యంలో వారం రోజులుగా ఒ.యూ వేదికగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. చివరి రోజు సందర్భంగా ఎన్‌సీసీ గేట్ నుంచి గుర్రపు బగ్గిలో సేవాలాల్ చిత్రపటం అలంకరణతో గిరిజన వేశాధరణతో శోభాయాత్రను వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ ఐఏఎస్ అధికారి తేజావత్ రామచంద్రుడు, వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ యొక్క సిద్ధాంతాలు ఆచరణత్మకమైనవన్నారు. సేవాలాల్ చేసిన సంస్కరణలు, అతని ఆదర్శవంత జీవితం అందరికి స్ఫూర్తి నిస్తాయన్నారు. ఒ.యూలో అధికారికంగా నిర్వహించిన జయంతి సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి, చదువులో రాణించిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ, ఓఎస్‌డీ ప్రొ.రెడ్యానాయక్, యూజీసీ డీన్ ప్రొ.మల్లేశం, భీమా నాయక్, చలమల వెంకటేశ్వర్లు, అజిమున్నీసా బేగం, ప్రొ.కొండా నాగేశ్వర్‌రావు, ధర్మనాయక్, హెచ్‌ఆర్‌డీసి డైరెక్టర్ ప్రొ.స్మితా పవర్, తెలుగు పూర్వ అధ్యక్షురాలు సూర్యదనంజయ, అశోక్, ఇన్స్‌పెక్టర్ రమేష్ నాయక్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

దుండిగల్ గండిమైసమ్మ ఎమ్మార్వో పద్మప్రియకు వినతి పత్రం అందజేస్తున్న కొంపల్లి కౌన్సిలర్లు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి20 ప్రభాతవార్త: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 109,111,112 సర్వే నెంబర్‌లలోని ఎఫ్‌టీఎల్ ప్రభుత్వభూమిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం దుండిగల్ గండిమైసమ్మ మండల ఎమ్మార్వో పద్మ ప్రియకు కొంపల్లి కౌన్సిలర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ సర్వేనెంబ109,111,112ల లోని ప్రభుత్వ భూమిని ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్ల పరిధిలో పట్టాలు ఇవ్వడంతో హైకోర్టును ఆశ్రయించగా వాటిని రద్దు చేసిందన్నారు. రెండు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఉమామహేశ్వర కాలనీ నీటమునిగిందని, అప్పటి కలెక్టర్ ఎం.వీ.రెడ్డిని ఆకాలనీని సందర్శించి కాలనీ ప్రజలను అక్కడి నుంచి ఖాళీ చేయించారన్నారు. అయితే కొంత మంది కబ్జాదారులు స్థానికుల నుంచి డబ్బు వసూలు చేసి కాలనీలోని ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా జీప్లస్2, జీప్లస్3 భవనాలను అక్రమంగా నిర్మిస్తున్నారని వాటిని అడ్డుకోవాలని గతంలో కూడా మున్సిపల్ కమిషనర్,ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశామన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి సర్వేనెంబర్ 109,111,112లలో సర్వే చేపట్టాలని,అదే విధంగా హైకోర్టు తీర్పును పరిగణలోకి తీసుకొని అక్రమ నిర్మాణాలను కూల్చి వేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

జిల్లాలో కొనసాగుతున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్

కొత్తగ చేపట్టే అభివృద్ధి పనుల శంఖుస్థానలకు, ప్రారంభోత్సవాలకు బ్రేక్..?

ఇక రాజకీయ నాయకుల ప్లెక్సీలు, కటౌట్‌లు..తొలగించటానికి అధికారులు నిఘా పెట్టాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఉపాధ్యాయ (టీచర్స్) ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కొనసాగుతుంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాలోని వివిధ మండలాల్లో, మున్సిపాల్టీలలో కొత్తగా చేపట్టే అభివృద్ధి పనులకు, ప్రారంభోత్సవాలకు బ్రేక్ పడింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ జిల్లాలోని కొన్ని మండలాల్లో, మున్సిపాల్టీలలో రాజకీయ నాయకుల ప్లెక్సీలు, కటౌట్లు కనిపిస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లు పోతుంది. భారత ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల ప్రకారం టీచర్స్ ఎన్నికల ఘట్టం పూర్తి జరిగే వరకు ఎన్నికల కోడ్‌ను అమలు చేయాల్సిన అవసరం ఉంది. ప్లెక్సీలు, కటౌట్లు తొలిగించాల్సిన అవసరం ఉంది. గ్రామపంచాయతీలు, మండలాలు, మున్సిపాల్టీల పరిధిల్లో అధికార యంత్రాంగం పరిశీలించి ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండ నిఘా పెట్టి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌ను ఖరారు చేసిన సంగతి తెలిసిందే. అయితే మార్చి 13వ తేదీన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న మేడ్చల్-మల్కాజ్‌గిరిలో జిల్లాలోనూ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికల కోడ్‌ను అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా అధికార యంత్రాంగంపై ఉంది. ఈ నెల 23వ తేదీ వరకు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు నామినేషన్లు స్వీకరిస్తున్నారు. 24న స్క్రూట్నీ చేపట్టనున్నారు. అయితే నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 27వ తేదీ గడువు ఉంది. వచ్చె నెల మార్చి 13వ తేదీన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరుగనుంది. అయితే ప్రస్తుతం మేడ్చల్-మల్కాజ్‌గిరి ప్రాంతానికి చెందిన (టీచర్స్ ఎమ్మెల్సీగా) కె.జనార్దన్‌రెడ్డి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌ల టీచర్స్ ఎమ్మెల్సీగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. మార్చి నెలాఖరుతో టీచర్స్ ఎమ్మెల్సీగా ఉన్న కె.జనార్దన్‌రెడ్డి పదవీకాలం ముగస్తుండటంతో ఈ పదవికి ఎన్నికల కమిషన్ ఎన్నికలను నిర్వహిస్తుంది. వివిధ ఉపాధ్యాయ సంఘాల వారు టీచర్స్ ఎమ్మెల్సీ పదవికి పోటీ చేయటానికి సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే నామినేసన్ల పర్వం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అభ్యర్థుల గెలుపు కోసం మండలాల్లో, మున్సిపాల్టీలల్లో పాఠశాలలు, విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కలిసి ప్రచారాలు కొనసాగిస్తున్నారు.

నిస్వార్థంగా ఉపాధ్యాయుల పక్షాన పోరాడే వ్యక్తిని గెలిపించుకోవాలి

ఎంఎల్‌సీ నర్సిరెడ్డి, ప్రొఫెసర్ నాగేశ్వర్

బహిరంగ సభనుద్దేసించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ధర్నాచౌక్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: నిస్వార్థంగా ఉపాధ్యాయుల పక్షాన పోరాడే వ్యక్తిని గెలిపించుకోవల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎంఎల్‌సీ ఏ.నర్సిరెడ్డి, ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. సోమవారం ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకుడు పాపన్నగారి మాణిక్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో బహిరంగసభ నిర్వహించారు. ఈ సభనుద్దేసించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రశ్నించే గొంతులను శాసనమండలికి పంపాలని వారు పిలుపునిచ్చారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన మాణిక్‌రెడ్డికి ఎటువంటి వ్యక్తిగత వ్యాపారాలు, వ్యాపకాలు లేవు కాబట్టి నిర్మొహమాటంగా పాలకులను ప్రశ్నించగలుగుతాడని అన్నారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావరవి, ఉన్నత విద్యా పరిరక్షణ కమిటీ ఛైర్మన్ అందె సత్యం, ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేషన, గురుకుల ఉపాధ్యాయుల సంఘం నేతలు మామిడి నారాయణ, డాక్టర్ ఏ.మధుసూదన్, మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బి.కొండయ్య, ప్రధాన కార్యదర్శి మహేష్, పాలిటెక్నిక్ అధ్యాపక సంఘం అధ్యఓఉలు ఉదయ భాస్కర్, వృత్తి విద్యా ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు ఎద్దు ఉపేంద్రం, టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యక్షులు దుర్గాభవాని, టి.లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ధర్నాచౌక్ నుండి దోమలగూడ మీదగా జీహెచ్‌ఎంసీ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మరియు ఎమ్మెల్సీ నర్సిరెడ్డితో కలసి రిటర్నింగ్ అధికారి ప్రియాంకకు నామినేషన్ పత్రాలు అందచేశారు.

బిజెపి నేతల ర్యాలీని భగ్నం చేసిన పోలీసులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆదివారం రాత్రి హైదరాబాద్ నగర శివార్లలోని బడంగ్‌పేట్ బట్టేల్‌గుట్ట పార్కులో కాషాయ పతాకాన్ని ఎగురవేయాలని బిజెపి చేసిన ప్రయత్నాలను పోలీసులు భగ్నం చేశారు. దీంతో ర్యాలీగా వచ్చిన బిజెపి నేతలకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఉండండంతో చీకట్లోనే పోలీసులకు, బిజెపి నాయకులకు మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో స్థానికంగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం నుండి బడంగ్‌పేట్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అయితే బడంగ్‌పేట్‌లోకి ర్యాలీ వచ్చే సరికి చీకటి పడగా అదే సమయంలో విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. ఇదిలా ఉండగా వేలాది మందితో ర్యాలీగా వచ్చిన అందెల శ్రీరాములు యాదవ్ బడంగ్‌పేట్ బట్టేల్‌గుట్టపై కాషాయ జెండా ఎగురవేయడానికి వెళ్తుండగా మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీసు బలగాలు అడ్డుకున్నాయి. దీంతో బిజెపి శ్రేణులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. గుట్టపైకి దూసుకుపోవడానికి ప్రయత్నించిన అందెల శ్రీరాములు తదితరులను పోలీసులు నిలువరించారు.

కాషాయమంటే పాలకులకు భయమెందుకో?: అందెల

కాషాయ జెండాలను చూస్తుంటే అధికార బిఆర్‌ఎస్ పార్టీకి భయమెందుకని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ప్రశ్నించారు. బట్టేల్‌గుట్టపై జెండా ఎగురవేయాలనే ప్రయత్నాలను పోలీసులు అడ్డుకోవడంపై ఆయన మండిపడ్డారు.

ర్యాలీకి అనుమతి ఉన్నా పోలీసులను అడ్డుపెట్టుకొని పాలకులు జెండా ఎగురవేయనీయలేదనీ అంతే కాకుండా తమ ర్యాలీని చూసి ఆందోళన చెంది మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా కూడా నిలిపివేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

వికలాంగులకు వీల్‌చైర్లు పంపిణీ

లైన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో నిరుద్యోగులకు కుట్టుమిషన్లు, వికలాంగులకు వీల్‌చైర్లను అందజేసిన క్లబ్ సభ్యులు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : లైన్స్ క్లబ్ బంజారాహిల్స్ 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఫిల్మినగర్ కల్చరల్ సెంటర్‌లో జరిగాయి. ఇందులో భాగంగా 50 మంది నిరుపేదలైన లబ్ధిదారులకు కుట్టుమిషన్లు, వికలాంగులకు వీల్ చైర్లను అందజేయటం జరిగింది. ఈ 50 సంత్సరాల లైన్స్ క్లబ్ బంజారాహిల్స్ సేవలందించిన మాజీ అద్యక్షులకు సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. దీనికి ముఖ్య అథితిగా విచ్చేసిన పాస్టు ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఆర్ సునీల్‌కుమూర్‌ను లయన్ డిస్ట్రిక్ 320ఏ గవర్నర్ లయన్ జూలూరి రఘు, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ డి.కోటేశ్వరరావులు మాట్లాడుతూ ఇప్పటి వరకు బంజారాహిల్స్ లయన్స్ క్లబ్ చేసినటువంటి సేవలను ప్రశంసించారు. ఎంతో అద్భుతంగా సేవా కార్యక్రమాలు చేసినటువంటి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వి.నాగరాజు, కార్యదర్శి చెల్లా వెంకట్‌రావు, కోశాధికారి ఆదినారాయణ, జోన్ చైర్‌పర్సన్ లయన్ రోణంకి జగన్నాథం, టీవీ.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలో భారతదేశం క్రీడా రంగాన్ని శాసించే స్థితికి తీసుకువచ్చేందుకు ప్రధాని కృషి

ఖేలో తెలంగాణ జీతో తెలంగాణ క్రీడోత్సవాల సభలో జి కిషన్‌రెడ్డి

సైఫాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: ప్రపంచంలో భారతదేశం క్రీడా రంగాన్ని శాసించే స్థితికి తీసుకురావాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని, ఇందుకు అందరూ సహకరించాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. ఇప్పటికే ప్రపంచంలో భారతదేశం అన్ని రంగాలలో దూసుకువెళుతున్నదని, అభివృద్ధిలో 5వ స్థానంలో ఉందని తెలిపారు. సోమవారం సాయంత్రం నిజాం కళాశాల గ్రౌండ్‌లో జరిగిన 'ఖేలో తెలంగాణ జీతో తెలంగాణ' క్రీడోత్సవాల సభలో ఆయన ప్రసంగించారు. గతంలో దేశంలో క్రీడలకు అంతగా ప్రాధాన్యత లేకపోవడం వల్లనే ఒలంపిక్స్‌లో పతకాలను సాధించలేకపోయామని, నరేంద్రమోదీ ప్రధాని అయిన తరువాత క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని గడిచిన ఒలంపిక్స్ పారా ఒలంపిక్స్ లాంటి పోటీల్లో మన క్రీడాకారులు పతకాలతో మెరిశారని గుర్తు చేశారు. ఆదే స్ఫూర్తితో దేశంలో క్రీడాకారులను అంతర్జాతీయ పోటీలకు పంపెందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఖెలో ఇండియాలో భాగంగానే ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో క్రీడా పోటీలు నిర్వహించాలని ప్రధాని ఆదేశించారని, ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజవర్గాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని కిషన్‌రెడ్డి వివరించారు. అలాగే ప్రతి గ్రామంలో, బస్తీలో క్రిడలు కొనసాగాలని, ప్లే గ్రౌండ్స్ ఉండాలన్నారు. మంగళవారం నుంచి 40 ప్లే గ్రౌండ్స్‌లో 400 టీమ్‌లు మార్చి వరకు పాల్గొంటాయని, పోటీల్లో పాల్గొనేందాదుకు పెద్ద ఎత్తును టిమ్‌లు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. విజేతలకు బహుమతులతోపాటు 25 లక్షల రూపాయలు విలువగల ఎక్విప్‌మెంట్‌ను సమకూర్చుతామన్నారు. ఈ క్రిడల్లో పాల్గొనే ప్రతి క్రిడాకారుడి ప్రధాని నరేం ద్రమోదీ ఫోటో కలిగియున్న సర్టిఫికేట్‌ను ప్రదానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్, బిజెపి నేతలు వివేక్‌వెంకటస్వామి, చింతల రామచంద్రారెడ్డి, డా.ఎన్.గౌతంరావు, బూర్గుల శా్యంసుందర్‌గౌడ్, జి. కావ్యాకిషన్‌రెడ్డి, మర్రి శశిధర్‌రెడ్డి, బండా కార్తిక్‌రెడ్డి, కార్పోరేటర్లు, గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్, సరళ, అమృత, పద్మావెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ క్రీడాకారులు పుల్లెల గోపిచంద్, శోభ, బాబురావు తదితరులు వారు ఘనంగా సత్కరించారు.

ప్రారంభమైన కంటి వెలుగు శిబిరాలు

శామీర్‌పేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన కంటి వెలుగు శిబిరాలను గ్రామాల్లో దశల వారీగా చేపడుతున్నారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని బాబగూడలో, తుర్కపల్లి గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు ప్రారం భమైనాయి. అయితే జనరవరి 19వ తేదీన జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమైన సంగతి తెలిసిందే. ప్రతి మండలంలో, ప్రతి మున్సిపాల్టీల్లో కొన్ని కొన్ని గ్రామాలను, వార్డులను తీసుకుని దశలవారీగ అన్ని గ్రామాల్లో శిబిరాలు చేపట్టటానికి ప్రణాళికలు రూపొం దించి నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగ శామీర్‌పేట మండలంలోని బాబగూడ గ్రామంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం అయింది. బాబగూడ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఈ నెల 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కొనసాగించనున్నారు. ఈ సందర్భంగ పాల్గొన్న బాబగూడ గ్రామ సర్పంచు లతరవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంటి బాధతో ఉన్న వారికి ఆరోగ్యసేవలు అందించటానికి కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడుతుం దని, ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచిం చారు. బాబగూడలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచుతో పాటు ఎంపిటిసి ఇందిర, వార్డుసభ్యులు దయాకర్‌రెడ్డి, రాజు, దయానంద్, సులోచన, అంజలి, కోఆప్షన్‌సభ్యులు వెంకట్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మహేశ్వరి, గ్రామ బిఆర్‌ఎస్ అధ్యక్షులు దీపక్‌రెడ్డి, వైద్యులు సంగీత, సూపర్‌వైజర్లు రాకేష్‌సింగ్, రాణి, ఏఎన్‌ఎం స్వరూప రాణి, పారిజాత, డి ఈ ఓ సరిత, ఆశావర్కర్లు చిట్టెమ్మ, సుజాత, జ్యోతి, మాలతి పాల్గొన్నారు.

తుర్కపల్లిలో.. తుర్కపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరం సోమవారం ప్రారంభమైంది. శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించటం జరిగింది. దీనిలో గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచు యూసుప్‌బాబ, పంచాయతీ కార్యదర్శి పి.రవీం దర్‌రెడ్డి, పలువురు వార్డుసభ్యులు, వైద్యులు సృజన, ఎంపిహెచ్ సూపర్‌వైజర్, ఏఎన్‌ఎం లలిత, ఆశవర్కర్లు సంతోష, మరి కొందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచు యూసుప్‌బాబ, పంచాయతీ కార్యదర్శి పి.రవీం దర్‌రెడ్డి, పలువురు వార్డుసభ్యులు, వైద్యులు సృజన, ఏఎన్‌ఎం లలిత పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT : MALKAJGIRI
I.A. NO. 746 OF 2021 and O.S.NO. 508 OF 2022 (Old O.S.NO. 458/2021

Between:
M/s. Gem Avenues LLP, a LLP ....Plaintiff
AND
G. Satish Kumar and others ...Defendants

To
4. **D.Venkat Ram Reddy,** S/o. Not known to the plaintiffs, Aged about 40 years, Occ: News Reporter, R/o.H.No.2-17-54/2, SBH Colony, Uppal, Medchal-Malkajgiri District.
5. **Raghu,** S/o. Not known to the plaintiffs, Aged about 35 years, Occ: News Reporter, R/o.H.No. 1-65/1/A, Venkateshwara Colony, Laxmareddy Colony, Uppal, Medchal-Malkajgiri District.
...Defendant No.4 & 5

Please take notice in the above suit is filed by the plaintiffs against you and others for Permanent Injunction in respect of suit property and the same is posted for your appearance on **21-03-2023,** kindly make it convenient to appear either in person or through an advocate in the above said court at **10-30 a.m.** on the above said date, as otherwise the matter will be decided in your absence.

// By Order of Court//
D. JAGADISHWAR RAO
P. RAJENDER REDDY
S. S. PRAKASH REDDY
ADVOCATES
Satya Sai Nilayam, No. 2-2-647/181/A, Central Excise Colony, BaghAmberpet, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. No. 12 of 2021

Between:
T. Suresh ...Plaintiff
AND
T. Devi Bai & others ...Defendants

To,
1. **(D.1) T. Devi Bai** W/o Late Sri T. Nageshwar Rao, Aged about 52 years, Occ: House wife, R/o H.No. 13-3-977, Indira Nagar, Jiyaguda, Hyderabad.
2. **(D.2) T. Naresh @ Novin** S/o Late Sri T. Nageshwar Rao, Aged about 32 years, Occ: Driver, R/o H.No. 13-3-977, Indira Nagar, Jiyaguda, Hyderabad.
3. **(D.3) T. Rakesh** S/o Late Sri T. Nageshwar Rao, Aged about 30 years, Occ: Business, R/o H.No. 13-3-977, Indira Nagar, Jiyaguda, Hyderabad.
4. **(D.5) Ms. Anita** D/o Late Sri T. Nageshwar Rao, Aged about 27 years, Occ: Household, R/o H.No. 13-3-977, Indira Nagar, Jiyaguda, Hyderabad.

Take notice that the Petitioner herein has filed the above Suit for Partition and Separate Possession and the same is posted to **22.02.2023** for your Notice & appearance.
Hence you are hereby called upon to appear either in person or through Advocate on **22.02.2023 at 10.30 AM** before the Hon'ble Court lest the matter would be decided as per law.

By Order of Court
N. MURALIKRISHNA
Advocate
13-6-625, Karwan, Hyderabad-500006
Place: Hyderabad, Date: 16.02.2023

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE-CUM-ASST. SESSIONS JUDGE AT: MALKAJGIRI
O.S.NO. 3 OF 2021

Between :
T.Satyanarayana and another ...Plaintiffs
And
B.Rikab Chand and others ...Defendants

To,
1) Alexander S/o. Francis Bernard late, Aged 30 years, Occ: Retired Army Employee.
2) Smt. Rani D/o. Francis Bernard late., Aged 28 years Occ: House wife, Both R/o. H.No. 19-41/A, Asaf Village, Venkatapuram, Alwal, R.R.District,

మంత్రాల చెరువు అభివృద్ధికి కృషి : మంత్రి సబితాఇంద్రారెడ్డి

మంత్రాల చెరువును పరిశీలిస్తున్న మంత్రి సబితారెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: సుందరీకరణ పనులు జరుగుతున్న మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మీర్‌పేట్ మంత్రాల చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కోసం ఆర్‌సిఐ రోడ్డు పక్కన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రాష్ట్ర విద్యాశాఖమంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి రూ.95 లక్షలు మంజూరు చేశారని కార్పొరేషన్ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్‌గౌడ్ తెలిపారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకుండా వాకింగ్ ట్రాక్ నిర్మిస్తే పరిసర ఎంఎల్ఆర్ కాలనీ వరద ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానిక కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు చెరువును సందర్శించిన మంత్రి దృష్టికి తేవడంతో స్పందించిన ఆమె నిధులను మంజూరు చేయించారని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మంత్రికి భూపేష్‌గౌడ్‌తో పాటు మేయర్ ముడావత్ దుర్గదీప్ లాల్‌చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఎంఎల్ఆర్ కాలనీ అధ్యక్షుడు జి.కృష్ణారెడ్డి, సురేష్, నరేందర్‌రెడ్డి, కృష్ణకుమార్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

సీనియర్ సిటిజన్ భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

హయత్‌నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: సీనియర్ సిటిజన్ భవన నిర్మాణ పనులను సాధ్యమయినంత త్వరగా పూర్తి చేయాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి కాంట్రాక్టరుకు సూచించారు. డివిజన్ పరిధి గాంధీ విగ్రహం వీధిలో నిర్మాణంలో ఉన్న భవనాన్ని ఆయన పరిశీలించి మాట్లాడుతూ పనులలో నాణ్యతను పాటించాలని లేని పక్షంలో చర్యలకు సిఫారసు చేస్తానన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సంఘం సభ్యులు నక్క దర్శన్, ఎర్ర యాదయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్ పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మీప్రసన్న తదితరులు

వనస్థలిపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : అమావాస్య సందర్భంగా సాహెబ్‌నగర్ దుర్గాస్థలిలోని శ్రీఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం వద్ద బిఎన్‌రెడ్డినగర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవి కుమార్, సతీష్‌కుమార్‌గౌడ్, నాగరాజు, వాసవి క్లబ్ ప్రతినిధులు మాధవి, రమేష్, బిక్షపతి, హరికృష్ణ, రఘురాములు, చంద్రశేఖర్, శ్రీనివాస్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి : అంజనీకుమారి

విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న అంజనీకుమారి

మలక్‌పేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలని తెలంగాణ ఎస్సీ కోర్టు సూపరింటెండెంట్ పివిపి అంజనీకుమారి పేర్కొన్నారు. కలాం విజన్, యువ తేజం ట్రస్ట్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహం, వెల్దుర్తి కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయం, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలపై జరిగిననసదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు ఉన్నత విద్యను అభ్యసించి తమ కాళ్లమీద తాము నిలబడాలని తమ కష్టాలతో తాము పోరాడాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టాగ్‌లైన్ కింగ్ అలపాటి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సి.నారాయణస్వామి, డాక్టర్ కరీముల్లా పాల్గొన్నారు.

సందడిగా బాల్యమిత్రుల సమ్మేళనం

బాల్యమిత్రులతో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

సైదాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: బాల్యమిత్రులను తిరిగి కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. అచ్చంపేటలో 1981-82లో 10వతరగతి, 1982-84లో ఇంటర్మీడియట్ చదువుకున్న బాల్యమిత్రులంతా నగరంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటుచేసుకుని తిరిగి కలుసుకుని సందడి చేశారు. ఆనాటి అనుభూతులను గుర్తుచేసుకుని సంతోషంలో మునిగితేలారు. పేద విద్యార్థులకు సహకారం అందించాలని, అచ్చంపేట నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని, ప్రతిఏటా అందరు ఒక చోట కలుసుకోవాలని తీర్మానించుకున్నారు. ఆత్మీయ సమ్మేళనానికి దాదాపు 120 మంది బాల్యస్నేహితులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు కామారెడ్డి ఆర్డీఓ డి.శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది భరత్ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, పులిజాల యాదగిరి, రియాజ్, గాదె శేఖర్, బికుమాండ్ల శ్రీనివాసులు, మధుసూధన్‌రావు, కొండల్‌రావు, రాజశేఖర్, అరుణ, పద్మ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ అరాచక పాలనకు చమరగీతం పాడాలి : ఈటెల

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ చిత్రంలో సామ రంగారెడ్డి, సురేందర్‌యాదవ్

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : కుటుంబ పాలన సాగిస్తున్న కేసీఆర్ అరాచక పాలనకు రానున్న ఎన్నికలలో చెమరగీతంపాడాలని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం వైఫల్యాలు ఎండగడుతూ ప్రజాగోస, బిజెపి భరోసా పేరిట నాగోల్‌లో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్‌యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి కార్నర్ మీటింగ్ జరిగింది. సందర్భంగా ఈటెల మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ఏర్పడ్డ తెలంగాణలో నీళ్ళు లేవు, నియమాలు కేసీఆర్ కుటుంబానికి మాత్రమే వచ్చయన్నారు. కరోనా సమయంలో ప్రజలకు నిరంతరం రేషన్ ఇచ్చిన ఘనత ప్రధాని మోడికె దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికలలో బిజెపిని పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామ రంగారెడ్డి, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కోశాధికారి సురేంద్రనాథ్‌యాదవ్, డప్పు రాజు, బద్దం బాలకృష్ణ పాల్గొన్నారు.

ప్రెస్ కాలనీలో కంటి వెలుగు శిబిరం

సైదాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ ప్రెస్ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కంటి సంబంధిత సమస్యలతో బాధపడే వారు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అరుణ, కాలనీవాసులు విజయ్ కుమార్, మహేందర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంజాపూర్ గ్రామకంఠ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

తుర్కయంజాల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ గ్రామంలోనీ గ్రామకంఠం భూమిని కబ్జాదారుల నుంచి కాపాడి ప్రజా ప్రయోజనాల నిమిత్తం ఉపయోగించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ ఎండి సాబెర్ అలీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్, జిల్లా కార్యదర్శివర్గ సబ్యులు పగడాల యాదయ్య గార్లు మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ఇంజాపూర్ గ్రామంలో ఉన్న గ్రామకంఠం భూమిని కబ్జాదారులు ఆక్రమించి ప్రహరీగోడ నిర్మించుకుంటున్నారని ప్రజలు పలు దఫాలుగా అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడంలేదన్నారు. ఇంజాపూర్ గ్రామకంఠభూమిని రెవెన్యూ అధికారులతో వెంటనే సర్వే చేయించి మున్సిపాలిటీ తమ ఆధీనంలోకి తీసుకోవాలన్నారు. ఇందుకు స్పందించిన కమిషనర్ గ్రామకంఠం భూమిని సర్వే చేయించి తప్పకుండా స్వాధీనపరుచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డిజిల్లా కార్యదర్శివర్గ సబ్యులు డి.జగదీష్, కార్యదర్శి డి.కిషన్ నాయకులు టీ.నరసింహ బి.శంకరయ్య, కె.వెంకటకృష్ణ, డి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ఆదేశిస్తే ఎల్‌బినగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తా: మిద్దెల

సైదాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: ఎల్‌బినగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఐఎన్‌టియుసి రాష్ట్రఅధ్యక్షుడు, ఎల్‌బినగర్ నియోజకవర్గం ఎన్నికల ఇంఛార్జి మిద్దెల జితేందర్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఎల్‌బినగర్‌నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తానన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలంగాణాలో టిఆర్ఎస్ ప్రభుత్వంవచ్చిన తర్వాత కార్మికులపరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ప్రతి కార్మికుడికి రూ.25 వేల కనీస వేతనం, ఇఎస్ఐ, పిఎఫ్ తదితరసౌకర్యాల కల్పించేలా ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత కార్మికులు, కేబుల్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, పిసిసి స్పోక్స్ పర్సన్ భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హ్యాండ్ రైటింగ్ పోటీల్లో లార్డ్స్ విద్యార్థులకు పతకాలు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా జరిగిన హ్యాండ్ రైటింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చాటి బహుమతులు సాధించిన బడంగ్‌పేట్ లార్డ్స్ పాఠశాల విద్యార్థులను లార్డ్స్ విద్యా సంస్థల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డిలు అభినందించారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలను అభినందించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనూరాధ, ప్రిన్సిపాల్ సంతోష్, ఇంఛార్జి రేఖ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల పంపిణీ

తుర్కయంజాల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ 23 వార్డు లక్ష్మీనగర్ కాలనీలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ రామావత్ కళ్యాణ్ నాయక్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంచే 3 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వంచే 2 లక్షలు మొత్తం 5లక్షల రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంగా హెల్త్ బీమా పథకంలో అమర్చడం జరిగిందని, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, లక్ష్మణ్, దశరథ్, భాస్కర్, వీరమ్మ, నీల తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి : ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: జలమండలి విభాగానికి చెందిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. జలమండలి ఎండిదానకిషోర్,అధికారులతో ఎమ్మెల్యే బలాల సమీక్షా సమావేశాన్ని నిర్వహించి పలు అంశాల గురించి చర్చించారు. నూతన ప్రతిపాదనల గురించి అడిగి తెలుసుకున్నారు. పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సాలం షాహిద్, నాయకులు షఫీ, అనాస్, అధికారులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లకు ఇరువైపులా సుందరీకరణ : ఎమ్మెల్యే

సుందరీకరణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జోనల్ కమిషనర్ పంకజ

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : ఎల్‌బినగర్లో ఫుట్ పాత్‌లకు ఇరువైపులా సుందరీకరణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. నాగోల్ నుంచి మందమల్లమ్మ వరకు రెండు వైపులా ఫుట్‌పాత్, సైక్లింగ్‌ట్రాక్, మధ్యలో అందమైన పూల చెట్లతో సుందరికరణ, పలు అభివృద్ధి విస్తరణ ప్రణాళికలపై ఎమ్మెల్యే సోమవారం అధికారులతో పర్యటన చేసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి హైదరాబాద్‌లో రోడ్లవిస్తరణ, మౌలికవసతులు, ఫుట్‌పాత్, సైక్లింగ్‌ట్రాక్ నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పలు విభాగాల అధికారులతో నాగోల్ క్రాస్‌రోడ్డు నుంచి అభివృద్ధికి సంబంధించిన పనులు పరిశీలించడం జరిగిందన్నారు. పాదాచారులకు రక్షణ కల్పించడం,ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఎల్బీనగర్ రూపురేఖలుమార్చి అద్భుతంగా తీర్చిదిద్దుతామని, అందుకుచేసిన అభివృద్ధి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్‌కమిషనర్ పంకజ, ఎస్ఈ అశోక్‌రెడ్డి, సిటీప్లానర్ ప్రసాదరావు, ఈఈ రమేష్‌బాబు, ఉపకమిషనర్లు మారుతిదివాకర్, సురేందర్ రెడ్డి, రాజ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి: మేయర్ పారిజాత



కంటి వెలుగును ప్రారంభించిన మేయర్ పారిజాత తదితరులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో జరిగే కంటి వెలుగు కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సూచించారు. సోమవారం 22వ డివిజన్ బడంగ్‌పేట్ శివనారాయణపురం కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటైన కంటి వెలుగు కార్యక్రమాన్ని కార్పొరేటర్ లిక్కి మమతా కృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కంటి వెలుగులో సేవలందిస్తున్న వైద్య బృందానికి అదేవిధంగా ఆశావర్కర్లు, ఆర్‌పిలను అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నాయకులు లిక్కి కృష్ణారెడ్డి, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్, రామారావు, అశోక్, కృష్ణ సాగర్, ప్రేమ్ సాగర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

తుర్కయంజాల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు ఇవ్వాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ తుర్కయంజాల్ మున్సిపాలిటీ సమితి ఆధ్వర్యంలో పి.శివకుమార్ అధ్యక్షతన ఇబ్రహీంపట్నం ఆర్‌డిఓ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పేదలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఇండ్ల స్థలాల పట్టాలు ప్రభుత్వం ఇవ్వకపోతే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేస్తామన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సబ్యులు ఓరుగంటి యాదయ్య, పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను కాపాడి పేదలకు ఇళ్ల స్థలాలు పంచకపోతే ప్రభుత్వ భూముల్లో పేదలందరు గుడిసెలు వేస్తారని వారికి ఎర్రజెండా అండగా నిలబడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సలీంనగర్‌లో జరిగిన బిజెపికార్నర్ మీటింగ్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రజా వ్యతిరేక పాలనా విధానాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలసంక్షేమంకోసం ప్రవేశపెడుతున్న పథకాలగురించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, సందడి సురేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, కొప్పుల దినేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి కృషి : రాజు

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం..

కుషాయిగూడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: కాప్రా కార్పెంటర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థల కేటాయింపుకై తగిన కృషి చేస్తామని కార్పెంటర్స్ అసోసియేషన్ కాప్రా అధ్యక్షులు పోలోజు రాజుచారి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కందిగూడా లో కైలాస్ ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ సంస్థ ప్రతినిధి రమేష్ పటేల్ మానవ మార్కెటింగ్ ప్రతినిధి పురుషోత్తం పటేల్‌వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన సమావేశంలో కాప్రా కార్పెంటర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అసోసియేషన్ స్థలం కోసం జరుగుతున్న ప్రయత్నం త్వరలో ప్రజాప్రతినిధులు అధికారుల సహకారంతో పూర్తి చేస్తామన్నారు. 300కు పైగా సబ్యులుగా అసోసియేషన్ సంక్షేమానికి తమ వంతు సహకారం ఉంటుందని ఫౌండర్ గజ్వేల్ వెంకటేష్ చారి, చీఫ్ అడ్వైజర్ కాప్రా విశ్వకర్మ ట్రస్ట్ సబ్యులు వడ్లు జ్యోతిర్మయాచారిలు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సాయన్నకు ఘన నివాళి : కార్పొరేటర్ మీనాఉపేందర్‌రెడ్డి

సాయన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మీనాఉపేందర్‌రెడ్డి

నేరేడ్‌మెట్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: గతకొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఆదివారం మృతి చెందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నేరేడ్‌మెట్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం ఆలోచించే మంచి మనసున్న నాయకుడిగా అందరి మనసులను గెలిచారన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల్లో తనదైన ముద్ర వేసుకున్నారని తెలిపారు. అలాంటి మంచి నాయకున్ని కోల్పోవడం బాదాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి,నాయకులు ఎస్సార్ ప్రసాద్, చెన్నారెడ్డి, శివ, రాజు, మహేష్, రాజేష్, రమేష్, నవీన్, కిషన్, పాషా, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అవుట్ పోస్ట్‌ను ఏర్పాటు చేయాలి : వంజరి

మలక్‌పేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లో పోలీస్ అవుట్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి పటిష్టమైన రక్షణ చర్యలు చేయాటని తెలంగాణ మిర్చి అసోసియేషన్ అధ్యక్షుడు వంజరి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ మార్కెట్‌కు నిత్యం ఇతర రాష్ట్రాలతోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుండి రైతులు తాము పండించిన పంటలను తీసుకువచ్చి క్రయ విక్రయాలు నిర్వహించడం పరిపాటి అన్నారు. మార్కెట్‌లో వీధి దీపాలు సరిగా వెలగకపోవడంతో రాత్రిళ్లు దొంగతనాలు, అసాంఘికకార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మర్చి సీజన్ కావడంతో రైతులు తీసుకువచ్చిన మిర్చిని మార్కెట్ యార్డులో ఉంచడంతో ఇతర ప్రాంతాలకు చెందిన వారు వచ్చి మిర్చి సంచులను దొంగిలించుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసి మార్కెట్‌లో సరైన రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసి దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలు జరుగుకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

పేద వ్యక్తి చికిత్సకు మంత్రి సాయం

సరూర్‌నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: తీవ్ర అనారోగ్యానికి గురైన మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామకాలనీకి చెందిన పేదవ్యక్తి ఆంజనేయులు వైద్య చికిత్సలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆపన్న హస్తం అందించారు. ఈ మేరకు ఆమె సిఎం రిలీఫ్ ఫండ్‌నుండి రూ.52,500లను మంజూరు చేయించి జిల్లెలగూడలోని క్యాంపు కార్యాలయంలో ఆంజనేయులుకు అందించారు. ఈ సందర్భంగా ఆయన తన వైద్య చికిత్సకు ఆర్థిక సాయం మంజూరు చేయించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కంచె లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శివసాయిలో అలరించిన భక్తి పాటల సంగీత విభావరి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీలోనున్న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో భాషా సాంస్కృతిక శాఖ సౌన్యన్యంతో భక్తి పాటల సంగీత విభావరి నిర్వహించారు. మృదంగం మాస్టర్లు చతుర్వేది, అఖిల్, భానుప్రసాద్‌లు, వేముల రాజేశ్వర్‌రావు భక్త మండలి వారు నిర్వహించిన సంగీత విభావరి వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిటిడి ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య జనార్ధన్‌రావు, చింతామణి నాటక పాత్రధారులు రోషిరెడ్డి, పద్మాకర్, పరమేశ్వర్, ఆలయ కమిటీకి చెందిన సంతోష్‌రెడ్డి ఎంవి కృష్ణారావు, వెంకట రమణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

సిరిపురం యాదయ్య త్యాగంతోనే తెలంగాణ : ఉప్పల

ఎల్.బి.నగర్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : సిరిపురం యాదయ్య త్యాగఫలంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. సిరిపురం యాదయ్య వర్ధంతి సందర్భంగా కొత్తపేట చౌరస్తాలోని యాదయ్య విగ్రహానికి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పారుపల్లి దయాకర్‌రెడ్డి, సిలివేరు వెంకట్‌గౌడ్, రాఘవేంద్రగుప్తా, రిషి సుదర్శన్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరిస్తా : కార్పొరేటర్ రాజ్యలక్ష్మి..

నేరేడ్‌మెట్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్య